రుణమాఫీ సంబురాలు



బాన్సువాడ లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పోచారం, కార్పొరేషన్ చైర్మన్ కాసుల

ఎల్లారెడ్డిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

డోంగ్లీ మండలం లింబుర్‌లోని రైతు వేదికలో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావ్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూలై 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఇందులోభాగంగా మొదటి విడుత డబ్బులను గురువారం విడుదల చేయడంపై జిల్లావ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశా రు. ఈ సందర్భంగా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ ఎప్పుడు కాలేదని, ఇదే మొదటి సారి అని అన్నారు. బయటి నుంచి వచ్చినవాళ్లు కొన్నాళ్లు ఉంటారని, తర్వాత సర్దుకొని పోతారని ఎద్దేవా చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డితో కలిసి క్షీరాభిషేకం చేశారు. డోంగ్లీ మండలంలోని లింబూర్‌లో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఎండ్ల బండిపై కూర్చొబెట్టి స్వాగతం పలికారు. ఎల్లారెడ్డిలోని రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. ఎల్లారెడ్డి తహసీల్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మీసాన్‌పల్లి రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్, నస్రుల్లాబాద్, దుర్కి గ్రామాల్లోని రైతువేదిక భవనాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. నాగిరెడ్డిపేట, లింగంపేట, రామారెడ్డి మండల కేంద్రాల్లో సీఎం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేసి, పటాకులు కాల్చి ర్యాలీ తీశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లక్ష్మాగౌడ్, ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు గణేశ్, రావూఫ్ పాల్గొన్నారు. లింగంపేట, బీబీపేట్, దోమకొండ, మాచారెడ్డి, రాజంపేటలోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మండల వ్యవసాయాధికారులు, సహకార సంఘం చైర్మన్లు ఏఈవోలు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

లింగంపేటలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ దవాఖానలో ఘనంగా బోనాల పండుగ

బోనాలెత్తిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ బాల్‌రాజ్

బాన్సువాడ, జూలై 18 : పట్టణంలోని ప్రభుత్వ మాతాశిశు దవాఖానలో సిబ్బంది ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొనా బోనమెత్తారు. దవాఖానలోని ఆలయం వరకు బోనాలతో వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నాయకుడు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంగాదర్, శ్రీధర్, దవాఖాన సూపరింటెండెట్ డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ సుదా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి

కామారెడ్డి, జూలై 18 : ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని జీవీఎస్ గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్, నాయకులు శ్రీనివాస్ నాయక్, శ్రీకాంత్ నాయక్, నాగేశ్‌నాయక్, గణేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బంజారా నాయకులు

బాన్సువాడ, జూలై 18 : బంజారుల గురువు శ్రీరామ్‌రావ్ మహరాజ్ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను బాన్సువాడలో బంజారా నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్టీసెల్, కాంగ్రెస్ పార్టీ జిలా ఉపాధ్యక్షుడు నరేశ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అన్ని తండాల్లో గురుపౌర్ణమి సందర్భంగా సంత్ శ్రీరామరావ్ మహరాజ్ జయంతిని నిర్వహించాలని సూచించారు. ఆయా తండాల్లోని మందిరాల వద్ద ఐదు మొక్కలు నాటాలన్నారు. ఈ నెల 31న హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించే మహరాజ్ జయంతి కార్యక్రమానికి బాన్సువాడ నుంచి ఎక్కువ సంఖ్యలో బంజారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బంజారా నాయకులు చందర్ నాయక్, అంబర్‌సింగ్, రవిచవాన్, బోద తౌర్య, ధన్‌సింగ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన ఊరు, చదివిన పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలి

పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డి, జూలై 18 : ఆర్థికంగా స్థిరపడినవారు పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన వినయ్‌రెడ్డి లక్ష రూపాయలతో పుస్తకాలు, ఇతర సామగ్రి విద్యార్థులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి, దాత వినయ్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానానికి ముందుకు వచ్చిన దంపతులు

భిక్కనూరు, జూలై 18 : భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీధర్, చందు అనే దంపతులు తమ మరణానంతరం అవయవదానానికి ముందుకువచ్చారు. వీరు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఎనిమిది మంది ప్రాణాలను కాపాడిన వాళ్లమవుతామని, కొందరి జీవితాల్లో వెలుగులు చూడాలనే ఆలోచనతో అవయవదానం చేసేందుకు అంగీకారం తెలుపుతూ రిజిస్టర్ చేశామని తెలిపారు.

ద్విచక్ర వాహనం చోరీ

భిక్కనూరు, జూలై 18 : భిక్కనూరు మండలం టోల్ ప్లాజా వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన పైతారి యాదగిరి నిజామాబాద్ ఆర్టీసీ సెకండ్ డిపోలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం ఉదయం 8 గంటలకు టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనాన్ని పెట్టి రాత్రి 9 గంటలకు వచ్చే చూసేసరికి వాహనం కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

లింగంపేట, జూలై 18: లింగంపేట మండలంలోని సురాయిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు గురువారం సన్మానించారు. బదిలీపై వెళ్తున్న నరేందర్, జ్యోతి, సంధ్య, రాజేశ్వరీకి పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి పవన్, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

కామారెడ్డి, జూలై 18 : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని పలు ఐసీటీసీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ మేనేజర్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్‌లో ఐసీటీసీ కౌన్సిలర్ 1, మద్దూ ర్ 1, వర్ని ల్యాబ్ టెక్నీషియన్ 1, నిజామాబాద్ మొబైల్ ఐసీటీసీలో కౌన్సిలర్ 1, ల్యాబ్ టెక్నీషియన్ 1, డ్రైవర్ 1 కోసం దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత దవాఖానలో, అలాగే మొబైల్ ఐసీటీసీ కోసం దరఖాస్తు చేసుకునేందుకు నిజామాబాద్ సమీకృత కార్యాలయంలోని రూం నంబర్ 202లో ఈ నెల 22 సాయం త్రం 4 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 24 నుంచి 45 సంవత్సరాల వరకు ఉండాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

నస్రుల్లాబాద్/బాన్సువాడ టౌన్, జూలై 18 : బాన్సువాడ, నస్రుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం మొహర్రం పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రధాన రహదారుల గుండా పీర్లను ఊరేగించారు. రాత్రి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో పీర్లను ఊరేగిస్తున్న యువకులు, గ్రామస్తులు

ఫొటోగ్రఫీ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

గాంధారి, జూలై 18: ఫొటోగ్రఫీ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలోని లక్ష్మమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని ఫొటో, వీడియోగ్రాఫర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో ఫొటోగ్రఫీ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు హరాలే సురేశ్‌రావు, సామల ప్రభు, ఫొటోగ్రాఫర్ల సంఘం మండలాధ్యక్షుడు నవీన్‌రెడ్డి, సంతోష్, అను, సాయి, రాజేశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు

మహేశ్, ఎల్లారెడ్డి ఎస్సై

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18: ట్రెండింగ్‌లో ఉన్న టాపిక్ ద్వారా సైబర్ నేరస్థులు డబ్బులు కొట్టేస్తున్నారని, వాట్సప్‌లో ఏపీకే ఫైల్స్ అని వస్తే ఓపెన్ చేయొద్దని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేశ్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్న నేపథ్యంలో కొందరు సైబర్ నేరగాళ్లు ఏదో బ్యాంకు పేరిట వాట్సప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, బ్యాంకు లోగోతో వాట్సప్‌లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారన్నారు. దానిని ఓకే చేస్తే మన వాట్సప్ నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్తుందన్నారు. మన ఫోన్ కాంటాక్ట్స్‌లో ఉన్న ప్రతి ఒక్కరికీ మెసేజ్ వెళ్తుందని, దీంతో సైబర్ నేరగాళ్లు మన గూగుల్ పే, ఫోన్ పే, యూపీఐల ద్వారా డబ్బులను దోచుకుంటారని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

ఎజాస్(ఫైల్)

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18: ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన ఎండీ ఎజాస్ (30) చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. కొట్టాల్ గ్రామానికి బైక్‌పై వెళ్లి తిరిగి వస్తున్న యువకుడు ట్రాలీ ఆటోను ఢీకొన్నాడు. తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్ తరలించారు. పరిస్థితి విషమించి అతడు మృతిచెందాడు. ఎల్లారెడ్డిలో మిర్చి సెంటర్ నడుపుతూ అందరితో కలుపుగోలుగా ఉండే ఎజాస్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందడంతో పట్టణంలో విషాదం నెలకొన్నది. మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని స్థానికులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలి

తనిఖీ చేస్తున్న జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18: ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించుకోవాలని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి అన్నారు. ఆయన ఎల్లారెడ్డి అంబులెన్స్‌లను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసుల్లో భాగంగా అత్యవసర సేవల్లో నడుస్తున్న 108, 102 అంబులెన్స్ సేవలను గర్భిణులు, ప్రసవ పరీక్షల కోసం వాడుకోవాలన్నారు. అంబులెన్స్‌లోని వివిధ పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కో- ఆర్డినేటర్ తిరుపతి, అంబులెన్స్ పైలట్లు విజయ్‌కుమార్, సంగా గౌడ్, ఈఎంటీలు రమేశ్, అరవింద్, 102 కెప్టెన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

రామారెడ్డి, జూలై 18: ఉపాధి హామీ పథకంలో గాయపడిన కూలీకి మంజూరైన 30వేల25 రూపాయల ప్రొసీడింగ్‌ను ఎంపీడీవో సవితారెడ్డి గురువారం అందజేశారు. మండలంలోని కన్నాపూర్ తండాకు చెందిన జంపాలి ఏప్రిల్‌లో ఉపాధి పనులు చేస్తుండగా.. గునపం చేతిపై దిగి తీవ్రంగా గాయపడింది. పరిస్థితిని ఈజీఎస్ అధికారులు కలెక్టర్‌కు వివరించగా.. ఆయన 30వేల25 రూపాయలను మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఎంపీడీవో బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రాములు, లావణ్య, టీఏలు నర్సయ్య, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఆశ కార్యకర్తలు

ఆశ కార్యకర్తలకు రిటైర్‌మెంట్

బెనిఫిట్స్ అందించాలి

ఎల్లారెడ్డి రూరల్, జూలై 18: రిటైర్‌మెంట్ అనంతరం బెనిఫిట్లను అందించాలని ఆశకార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో తమ ఆవేదన వ్యక్తంచేశారు. తమకు 18వేల రూపాయల గౌరవ వేతనం, ఫిక్స్‌డ్ జాబ్ ఛార్ట్ రూపొందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి

గ్రామాల్లో 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట'

ఎల్లారెడ్డి రూరల్/ గాంధారి/ నిజాంసాగర్/ బాన్సువాడ టౌన్, జూలై 18: మూడేండ్లు పైబడిన చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కేంద్రాల నిర్వాహకులు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపిస్తే.. వారికి పాఠశాలకు వెళ్లేందుకు అలవాటు అవుతుందని తెలిపారు. ఎల్లారెడ్డి, గాంధారి, నిజాంసాగర్, బాన్సువాడ మండలాల్లో గురువారం 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్లారెడ్డిలోని తొమ్మిది అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లు, చిన్నారులు కలిసి పట్టణంలోని నీల కంఠేశ్వరాలయం అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఎర్రమన్నుకుచ్చ వరకు ర్యాలీ తీశారు. ఇంటింటికీ తిరుగుతూ చిన్నారులను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించుకున్నారు. అంగన్‌వాడీ టీచర్లు నీలా రాణి, రామలక్ష్మి, పద్మ, సావిత్రి, రాజమణి, శోభ, జయశీల, భూలక్ష్మి, అజ్మల్ నాజ్నిన్, చిన్నారులు పాల్గొన్నారు.

గాంధారి మండలంలోని ముదెల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మూడేండ్లు పైబడిన చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి ఆధ్వర్యంలో 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడేండ్లు పైబడిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించుకున్నారు. ఐదేండ్లు పైబడిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లు, సహాయకురాళ్లు అనురాధ, సుజాత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ బాన్సువాడ సెక్టార్ సూపర్‌వైజర్ సౌభాగ్య ఆధ్వర్యంలో బాన్సువాడలోని సాయిబాబా కాలనీలో 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల తీరుపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చేరి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఇంద్రాణి, సరస్వతీ, ఆయాలు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ మండలం కొమలంచ అంగన్‌వాడీ కేంద్రంలో సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు

మెగా వైద్య శిబిరం

దోమకొండ, జూలై 18 : మండల కేంద్రంలోని గడీ కోట, గ్రామ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఆనంద్ భవన్‌లో కార్డియాలజిస్ట్ సలీం, ఎంబీబీఎస్ వైద్యులు నిషిత, నిహారిక 187 మంది రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో గడీ కోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భిక్కనూరు, జూలై 18 : ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం ప్రతినిధి పున్న రాజేశ్వర్ కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, సంఘ సభ్యులు రాములు, భూమయ్య, రవీందర్, రమేశ్ పాల్గొన్నారు.

హరితవనం ప్లాంటేషన్ పరిశీలన

ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో పర్భన్న

నాగిరెడ్డిపేట్, జూలై 18: మండలంలోని తాండూర్ గ్రామశివారులో ఉన్న హరితవనం ప్లాంటేషన్‌ను ఎంపీడీవో పర్భన్న గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన మహోత్సవంలో భాగంగా ఇప్పటి వరకు మూడు వేల మొక్కలను నాటినట్లు తెలిపారు. ఏపీవో సాయిలు, సిబ్బంది ఉన్నారు.

పీఆర్టీయూ(టీఎస్) సభ్యత్వ నమోదు

రామారెడ్డి, జూలై 18: పీఆర్టీయూ(టీఎస్) సభ్యత్వ నమోదును గురువారం రామారెడ్డి మండలంలో చేపట్టారు. పీఆర్టీయూ(టీఎస్) మండలాధ్యక్షుడు బాలక్రిష్ణ ఆధ్వర్యంలో రామారెడ్డి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులతో సభ్యత్వం చేయించారు. ఉపాధ్యాయులు సంఘటితంగా ఉండి సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై పోరాటం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు శ్రీనివాస్, రాజు, ఖలీమొద్దీన్, లక్ష్మణ్, అనిల్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్ మండలంలో..

నస్రుల్లాబాద్, జూలై 18 : మండలంలోని నెమ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం నిర్వహించగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుషాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, రాష్ట్ర బాధ్యులు వెంకాగౌడ్, హన్మాండ్లు, శ్రీనివాస్, సుజాత, చందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృందం

ప్రాజెక్టు వద్ద కేంద్ర బృందం

నిజాంసాగర్, జూలై 18: నిజాంసాగర్ ప్రాజెక్టును కేంద్ర జలశక్తి అభియాన్ బృందం గురువారం సందర్శించింది. బృందంలోని డిప్యూటీ సెక్రటరీ మినిస్టర్ ఆఫ్ పవర్ అధికారి కరుణాకరణ్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సీనియర్ సైంటిస్ట్ అతారియా శ్రీకృష్ణ ప్రాజెక్టు వివరాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టు కట్టడం, గేట్ల వివరాలు, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం తదితర విషయాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు సోలార్ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), ఇరిగేషన్ ఏఈ శివకుమార్, ఈఈజీఎస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.